# 34

# ముఖ్య పదాలు మరియు పదబంధములు

*క్రీస్తు కథను వివరించు ముఖ్య పదాలను, పద సముదాయములను ఆలోచించుట ద్వారా క్రైస్తవ్యమంతటిని గూర్చి మనం సులభంగా రివ్యూ చేయవచ్చు.*

*దైవత్వం:* "దేవుడు" అనే పేరును ఒక దైవ కుటుంబ నామముగా మనం చెప్పుకోవచ్చు. దైవత్వం లేక త్రిత్వము తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, మరియు పరిశుద్ధాత్మ దేవునిగా ఉన్నాడు. దేవుడు సారంలోను, ఉద్దేశంలోను ఏకంగా ఉన్నారు. దేవుడు ఆయన పనిని బట్టి, వ్యక్తిత్వాన్ని బట్టి ముగ్గురుగా ఉన్నాడు (2 కొరింథీయులకు 13:14 చూడండి). ఉదాహరణగా, యేసు బాప్తిస్మం సమయములో యేసు బాప్తిస్మం పొందాడు, అయితే, పరలోకమునుండి తండ్రి మాట్లాడినాడు, పరిశుద్ధాత్ముడు ఒక పావురం ఆకారములో యేసు మీదకు దిగివచ్చాడు (మత్తయి 3:16, 17). అపొస్తలుల కార్యములు 17:29; రోమీయులకు 1:20; కొలస్సయులకు 2:9 KJV చూడు).

*పరిశుద్ధ లేఖనాలు:* బైబిల్లో 66 పుస్తకాలు ఉన్నాయి (పాత నిబంధనలో 39, 27 క్రొత్త నిబంధనలో ఉన్నాయి). ఆ భాగాలన్ని పరిశుద్ధాత్ముని నడిపింపు, ఆయన పర్యవేక్షణలో మనకందించబడినవి. ఈ పుస్తకాలు మనకు ఏమి బోధిస్తున్నాయంటే దేవుడు ఏమి చేసాడో, చేస్తున్నాడో యింకా ఆయన పిల్లలుగా ఉండటానికి ప్రాముఖ్యంగా యిష్టపడి నవారి పట్ల ఏమి చేయబోతున్నాడో వివరిస్తున్నాయి. పాత నిబంధన ప్రాముఖ్యంగా దైవ చరిత్రను తెల్పుతుంది. క్రొత్త నిబంధన క్రైస్తవ యుగానికి యేసు యొక్క చివరి వీలునామ మరియు నిబంధనయై ఉన్నది. 2 తిమోతి 3:16, 17; 2 పేతురు 1:20, 21 చూడు.

*అవతారము:* దైవత్వములోని రెండవ వ్యక్తి అయిన యేసు వాస్తవానికి మానవుడుగా జన్మించి మరియు మానవుడుగా మన మధ్య జీవించాడు. మెస్సీయను పంపిస్తానని దేవుడు వాగ్దానం చేసినది ఈయననే. ఆయన పరమును వీడి మానవునిగా వచ్చి నప్పటికి ఆయన దేవుని కుమారునిగా ఉన్న తన గుర్తింపును మాత్రము పోగొట్టుకోలేదు. ఆయన సంపూర్ణ మానవుడు, సంపూర్ణ దేవుడు. దైవ మానవుడు మాత్రమే లోకమంతటి దోష భారాన్ని భరించగల సమర్థుడు. యోహాను 1:14; ఫిలిప్పీయులకు 2:5–8 చూడు.

*బాప్తిస్మమిచ్చు యోహాను:* రాబోవు మెస్సీయను గూర్చి ప్రకటించడానికి దేవుడు ప్రత్యేకపర్చుకొన్న వ్యక్తి ఇతడే. యోహాను బోధల ద్వారా యేసుయొక్క రాక కోసం దేవుడు ప్రజలను సంసిద్ధం చేసాడు. యేసును ఒక మెస్సీయగా వ్యక్తిగతంగా యోహాను గుర్తించాడు. మత్తయి 3:1–12; మార్కు 1:1–8; లూకా 3:1–20; యోహాను 1:29 చూడు.

*యేసుయొక్క భూసంబంధమైన సేవ:* 30 సంవత్సరాల ప్రాయములో యేసు ఈ లోకంలో తన పరిచర్యను ప్రారంభించాడు. రాబోవు ఆయన రాజ్యం కోసం మరియు మన పాపాల నిమిత్తమై తన మరణానికి మూడు సంవత్సరాలకి పైగా ఆయన చేసిన సేవ ద్వారా పునాది వేసాడు. ఈ కాలమంతటిలో, ఆయన రాజ్య సువార్తను ప్రకటించాడు, రోగులను స్వస్థపరచాడు, అసలు దేవుడంటే ఎట్టివాడో చూపించాడు. మత్తయి 4:17; 11:4–6; మార్కు 1:14, 15 వచనములు చూడు.

*అద్భుతాలు:* అసాధారణంగా జరిగే వాటిని "అద్భుతాలు," "సూచక క్రియలు,' ' "ఆశ్చర్యకార్యములు" అని సూచించారు. యేసు కల్గి ఉన్న దైవిక శక్తిని అవి దృఢ పరిచాయి. ఆయన చనిపోయిన వారిని లేపినాడు, అంధులకు దృష్టి ప్రసాదించాడు, దయ్యములను పారద్రోలినాడు, ఇంకా ఎన్నో ఎన్నో అద్భుతాలు చేసాడు. యేసు చేసిన అద్భుతాలను ఎవరు కాదనలేకపోయారు, ఆయన అపొస్తలులుగానీ, చివరకు మొదటి శతాబ్దపు దైవప్రేరణ పొందిన మనుష్యులుగానీ కాదనలేక పోయారు. యోహాను 20:30, 31; హెబ్రీయులకు 2:3, 4 చూడు.

*ప్రవచనముల నెరవేర్పు (ఉద్రేకం కలిగించే ప్రవచనాలు):* యేసు తనకు జరగబోవునట ్టి శ్రమలను గూర్చి మరియు సిలువను గూర్చి ముందుగా ప్రవచించారు. సర్వలోకం యొక్క రక్షణ నిమిత్తం ఆయన పొందబోవునట్టి అనుభవం యొక్క వివరములను తెలియపరిచాడు. మత్తయి 16:21–23; 20:18, 19 చూడు.

*ప్రభువురాత్రి భోజనము:* ఆయనను అప్పగించుటకు ముందు రోజు రాత్రి అపొస్తలులతో కలిసి పస్కాను భుజించారు. పులియని రొట్టె ద్రాక్షారసమును ఆయన ప్రవేశపెట్టి, ఆయనను వెంబడించేవారిని దీనిని చేయునట్లుగా ఆజ్ఞాపించాడు (మత్తయి 26:26–29; మార్కు 14:22–25; లూకా 22:19, 20). ఆయనను వెంబడించిన వారందరు దీనిని భుజించారని క్రొత్త నిబంధన బయలుపరుస్తుంది. ఇది ప్రతి ఆదివారమున అనగా వారంలో మొదటి దినమున (అపొస్తలుల కార్యములు 20:7) ఆది క్రైస్తవులు ఆరాధనకు కూడుకున్నప్పుడు జరిగించబడినది. వారి ఆరాధన కార్యక్రమంలో వారు దేవునికి స్తుతి గీతములు పాడి, ప్రార్థన చేసి, ప్రభువురాత్రి భోజనంలో పాలుపొంది, దేవుని వాక్యమును ధ్యానం చేసి మరియు సత్క్రియల కొరకు కానుకలను సమకూర్చారు.

*గెత్సేమనే:* యేసు యెరూషలేములో ఉన్నప్పుడు అప్పుడప్పుడు ఈ గెత్సేమనే తోటకు వెళ్ళి ప్రార్థన చేసెను. ఆయన సిలువ వేయబడుటకు ముందు ఆ తోటలోనికి వెళ్ళి ప్రార్థన చేసెను. ఆయన సిలువ వేయబడుటకు ముందు ఆ తోటలోనికి వెళ్ళి ప్రార్థన చేసి మరియు లోకం యొక్క పాపముల కొరకై తన మరణసంబంధమైన ప్రణాళికను సిద్ధపరచుకొన్నారు. ఆయన చేసిన ప్రార్థనలలో ఈ గెత్సేమనే తోటలోని ప్రార్థన గొప్పది. మత్తయి 26:36-46; మార్కు 14:32-42; లూకా 22:39-46 చూడు.

*యూదుల విచారణ:* "మీ సొంత ప్రజలకు మీరు తీర్పు తీర్చుకోండి, కాని వారు మీ దేవాలయమును పాడు చేస్తే తప్ప వారికి మరణ శిక్ష వేయకూడదని, దేవాలయము విషయంలో నిందితులు కాని వారికి ఎవరికైనా పెద్ద శిక్షను వేసినట్లయితే మా ఒప్పందం ప్రకారం మీరు చేయవలసి ఉంటుంది" అని రోమా ప్రభుత్వం యూదులకు చెప్పింది. అందువలన, యూదులు యేసును మొదట వారి యూదుల అధికారులైన అన్న, కయప మరియు ప్రధాన యాజకుడు అనువారి యొద్దకు తీసుకువెళ్ళి, నేరము మోపి, రోమా ప్రభుత్వాధికారుల ముందు నిలువబెట్టారు. రోమా అధికారులు వారితో అంగీకరించాలని మరియు యేసును సిలువ వేయాలని గట్టిగాకోరారు. అన్న కొరకు యోహాను 18:12, 13, 19-23 చూడు; కయపకొరకు మత్తయి 26:57; యోహాను 18:14-24 చూడు; ప్రధానయాజకుడు కొరకు, మత్తయి 26:59-68; 27:1, 2; మార్కు 14:53-65, 15:1; లూకా 22:66, 23:1 చూడు.

*రోమీయుల విచారణ:* యూదులు యేసును రోమా అధికార ప్రతినిధి అయిన పిలాతు నొద్దకు తీసుకువెళ్ళారు. పిలాతు వారి వాదనతో అంగీకరించలేదు. కాని ఆయన ఒక మూలకు వెళ్ళి మరియు చివరికి వారి మనవికి అంగీకరించాడు. పిలాతు మొదట విచారణ కొరకు, లూకా 23:1, 7 చూడు; హేరోదు కొరకు, లూకా 23:8-11 చూడు; పిలాతు ముందు రెండవ విచారణ కొరకు, లూకా 23:11-25 చూడు.

*సిలువ:* నేరము చేసిన వారిని సిలువ మీద చీలలతో కొట్టి అతను మరణించు వరకు శిక్షించే ఒక క్రూరమైన శిక్షా మార్గము యిది (గలతీయులకు 3:13). కొన్ని నేరములలో శ్రమ పెట్టడం కొన్ని రోజులకు పొడిగించబడుతుంది. ఒక రోమా పౌరుడు కొట్టబడకూడదు మరియు సిలువ వేయబడకూడదు. యూదులు సాధారణంగా మరణశిక్ష అమలు పరచవస్తే రాళ్ళతో కొట్టుతారు, కాని యేసు విషయంలో వారు సిలువ వేయమని కోరినారు. మత్తయి 27:33-54; మార్కు 15:20-39; లూకా 23:32-47; యోహాను 19:17-30 చూడు.

*పునరుత్థానము:* మూడు రోజుల (శుక్రవారం, శనివారం మరియు ఆదివారము) భాగములలో సమాధిలోవుండిన తర్వాత యేసు పునరుత్థానుడై మరణము మీద తనకు శక్తిగలదని ప్రత్యక్షపరిచాడు. ఆశ్చర్యకరమైన ఆయన యొక్క పునరుత్థానము ఆయన

దైవత్వంలోని రెండవ వెక్తిగా గుర్తించుచున్నది. మత్తయి 28; మార్కు 16; లూకా 24; యోహాను 20, 21 చూడు.

*ఆరోహణము:* యేసు పునరుత్థానమైన 40 రోజుల తర్వాత ఆయన పరలోకమునకు ఆరోహణమైయ్యాడు. పరలోకంలోని తండ్రి యొక్క కుడిపార్శ్వమునకు మేఘము ద్వారా కొనిపోబడునప్పుడు అపొస్తలులు అక్కడ ఉన్నారు. ఈ విధంగానే ఆయన అంత్యదినమున తిరిగి వచ్చునని లేఖనములు దృఢపరచుచున్నవి (మత్తయి 26:24). లూకా 24:51; అపొస్తలుల కార్యములు 1:9–11 చూడు.

*పెంతెకోస్తు దినము:* యేసు ఆరోహణమైన 10 దినముల తర్వాత పెంతెకోస్తు దినము. ఇది యూదుల ముఖ్యమైన పండుగలలో ఒకటి. ఈ దినమున శిష్యులకు రాబోవు క్రొత్త నిబంధనకు సూచనగా పరిశుద్ధాత్మ కుమ్మరించబడినది, మరియు వారు దేవుని సందేశమును విశ్వాసముతో మరియు ఖచ్చితంగా బోధించుటకు వారిని సిద్ధ పరచినది. అప్పుడు సువార్త ప్రకటించగా మూడు వేలమంది పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొందారు. ఈ దినమున క్రీస్తు వాగ్దానం చేసిన తన సంఘం యొక్క ఉనికి ఏర్పడినది. అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయం చూడు.

*విశ్వాసము:* యేసును దేవుని కుమారుడుగా అంగీకరించే ఆలోచనా భావము విశ్వాసము. దేవుడు తెలియజేసిన సంగతులను నమ్మడము మరియు దేవుని వాక్యము మీద నమ్మకం మరియు ప్రేమ కలిగి నడవడము. రోమీయులకు 10:17; హెబ్రీయులకు 11:1.

*మారుమనస్సు:* పాపముతో కూడిన లేదా అపవాది సంబంధమైనవి ఏవో వాటిని తెలుసుకొని వాటిని కలిగిన ప్రవర్తనను విడిచి మరియు దేవుని వాక్యమునకు విధేయులగు ఆలోచనా భావమే మారుమనస్సు. క్రీస్తు యుగమందు దేవుడు మనకు ఏమి బోధించాడో వాటిని చేయుటకు, ఆనందము మరియు సమర్పణతో వెంబడించుటకు పశ్చాత్తాపపడుచున్న హృదయం యొక్క నిశ్చయము. అపొస్తలుల కార్యములు 17:30; 1 థెస్సలొనీకయులకు 1:9, 10 చూడు.

*ఒప్పుకోలు:* యేసు క్రీస్తు దేవుని కుమారుడని మనము విశ్వసించి మరియు ఆయన దైవత్వం మన జీవితంలో ప్రదర్శించుటకు నోటి మాటలతో కూడిన తీర్మానం. మత్తయి 10:32; రోమీయులకు 10:10; 1 యోహాను 4:15 చూడు.

*బాప్తిస్మము:* ఒకరు నీటిలో ముంచడము ద్వారా అతను లేక ఆమె పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొందదగును. బాప్తిస్మం విశ్వాసం యొక్క క్రియ మరియు క్రీస్తుయొక్క మరణము, సమాధి మరియు పునరుత్థానమును తిరిగి ప్రదర్శించు కార్యము. ఒకనిని ముంచడం ద్వారా యేసు తన సంఘంలో చేర్చుకొను సమయం ఇదే. మత్తయి 28:19,

20; అపొస్తలుల కార్యములు 2:38, 41, 47; రోమీయులకు 6:3, 4 చూడు.

*సంఘము:* సంఘము రక్షించబడిన వారితోకూడిన క్రీస్తు యొక్క ఆత్మ సంబంధమైన "శరీరము" లేదా క్రీస్తు "రాజ్యంగా" పిలువబడినది. ఆయన శరీరము దేవునిని ఆరాధించును మరియు లోకంలో ఆయన పనులను చేయును. యేసు అప్పుడు భౌతికమైన శరీరంతో భూమి మీద తన కార్యములను చేసినాడు, కాని ఇప్పుడు ఆయన ఆత్మ సంబంధమైన శరీరము అనగా సంఘం ద్వారా తన పనులను చేయుచున్నాడు. ఎఫెసీయులకు 1:22, 23; 3:21 చూడు.

*పవిత్రపరచుట:* క్రైస్తవుడు బాప్తిస్మంనందు పవిత్రపరచబడినవాడు లేదా ప్రభువు చేత వేరు చేయబడినవాడు. అతను లోకములో తన జీవిత కాలమంతా పవిత్రపరచుకొనుట లో కొనసాగుచూ ఎదుగును. అతడు దేవుని వాక్యమును చదువుట, ఆరాధించుట, ప్రార్థించుట, సమర్పించుట, క్షమించుట మరియు అవసరముల్లో ఉన్నవారికి సేవచేసి సహాయపడుట కొలది అతను పరిశుద్ధత మరియు పవిత్రతయందు దేవుని స్వభావమునకు మారును. 1 కొరింథీయులకు 1:1, 2; అపొస్తలుల కార్యములు 20:32; హెబ్రీయులకు 2:11; 10:14 చూడు.